శనివారం 25-5-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 345, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



## చర్మాని ఒలిచి ముక్కలు, ముక్కలు చేశారు

వివరాలు 2లో



## ఛార్మింగ్ ఆషికా రంగనాథ్‌ను స్వాగతించిన 'విశ్వంభర' టీం

వివరాలు 4లో



## బ్రేక్‌ఫాస్ట్ మానేస్తే ఈ అనారోగ్య సమస్యలు

వివరాలు 4లో



# భవిష్యత్తులో మనకు ఉద్యోగాలు ఉండకపోవచ్చు

- ఉద్యోగం చేయడం ఒక వ్యాపకంగా మారుతుంది
- ఏఐ విధానంపై ఎలాన్ మస్క్ అభిప్రాయం

ముందడుగు జాతీయం: రాబోయే రోజుల్లో ఉద్యోగం చేయడం ఒక వ్యాపకంగా మారుతుందని ఎలాన్ మస్క్ అభిప్రాయపడ్డారు. అన్ని ఉత్పత్తులు, సేవలను ఏఐ ఆధారిత సాధనాలు, రోబోలే అందిస్తాయని అంచనా వేశారు. అదే జరిగితే మనెవ్వరికీ జాబ్స్ ఉండకపోవచ్చునని వివరించారు. అవసరమైతే ఒక వ్యాపకంగా మాత్రమే ఉద్యోగం చేసుకోవాల్సిన పరిస్థితులు రావొచ్చని తెలిపారు. ఆ స్థితికి చేరుకోవడానికి ప్రపంచంలో ప్రతిఒక్కరికీ 'యూనివర్సల్ హై ఇన్‌కమ్' ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పరోక్షంగా అందరికీ పెద్ద మొత్తంలో ఆదాయం ఉండాలని సూచించారు. దీనిపై ఆయన మరింత లోతుల్లోకి మాత్రం వెళ్లలేదు. కొన్నేళ్లలో ఏఐ సామర్థ్యాలు గణనీయంగా మెరుగయ్యాయని మస్క్ తెలిపారు. దీంతో ఈ అధునాతన సాంకేతికతను బాధ్యతాయుతంగా ఎలా వినియోగించుకోవాలనే విషయంపై కంపెనీలు, ప్రభుత్వాలు, నియంత్రణా సంస్థలు తలలు పట్టుకుంటున్నాయని గుర్తుచేశారు. తనను వ్యక్తిగతంగా భయానికి గురిచేసేది 'టెక్నాలజీ' మాత్రమేనని చెప్పారు. ఇయాన్ బ్యాంక్స్ రాసిన 'కల్చర్' సిరీస్ పుస్తకాల్లో చూపించిన కల్పిత ప్రపంచం భవిష్యత్తులో ఆవిష్కృతమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు.

# కవిత బెయిల్ పిటిషన్ 27కు వాయిదా

- ఛార్జ్ షీట్ దాఖలు చేసేందుకు సిబిఐ సిద్ధం
- ఈడీ, సీబీఐ వాదనలు వింటామని చెప్పిన కోర్టు

**ముందడుగు ఢిల్లీ:**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టై.. జ్యుడీషల్ ఖైదీగా తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ మీద సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే బెయిల్ పిటిషన్‌ను రౌస్ ఎవెన్యూ కోర్టు తిరస్కరించగా.. ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు శుక్రవారం విచారణ చేట్టింది. ఈ కేసుకు సంబంధించి కౌంటర్ దాఖలు చేసిన ఈడీ.. తమ వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ధర్మాసనానికి తెలిపింది. అయితే సీబీఐ మాత్రం.. కౌంటర్




దాఖలుకు గడువు కోరింది. బెయిల్‌పై మే 27న కౌంటర్ దాఖలు చేస్తామని, జూన్ 7న ఛార్జ్ షీట్ దాఖలు చేస్తామని సీబీఐ కోర్టుకు తెలిపింది. దీంతో.. బెయిల్ పిటిషన్ విచారణను హైకోర్టు మే 27కు వాయిదా వేసింది.

# ఆ విషయంలో ఈసీని ఆదేశించలేం

- పోలింగ్ కేంద్రాల వారీగా వెబ్‌సైట్లో ఉంచడం కష్టం
- అందుకు భారీస్థాయిలో మానవ వనరులు కావాలి
- దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

**ముందడుగు జాతీయం:**

దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల వేళ ఓటింగ్‌కు సంబంధించిన తుది సమాచారాన్ని పోలింగ్ కేంద్రాల వారీగా వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ప్రస్తుతం పరిగణనలోకి తీసుకునేందుకు భారత సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. అలా ప్రచురించేందుకు ఈసీ భారీస్థాయిలో మానవ వనరులను మిగతా 2లో



# అసెంబ్లీ ఎన్నికల్లో 70 సీట్లు గెలుస్తాం

- జైల్లో ఉంటే అక్కడి నుంచే పోటీ చేస్తా
- బీజేపీకి ఢిల్లీ ప్రజలే దీటుగా బదులిస్తారు
- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్



వివరాలు 2లో

# డీడీ కిసాన్ ఛానల్‌లో ఏఐ యాంకర్లు

దూరదర్శన్ కీలక నిర్ణయం


వివరాలు 3లో

ముందడుగు
శనివారం, 25-5-2024, హైదరాబాద్

# చర్మాని ఒలిచి ముక్కలు, ముక్కలు చేశారు

- ఎంపీని హనీ ట్రాప్ ద్వారా హత్య చేశారు
- బంగ్లాదేశ్ ఎంపీ అనర్వుల్ కేసులో కొత్త విషయాలు
- కిల్లర్స్‌కు 5 కోట్ల సుపారీ ఇచ్చినట్లు వెల్లడి





**ముందడుగు బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ అవామీ లీగ్‌కు చెందిన ఎంపీ అనర్వుల్ అజీమ్ అనార్ హత్య కేసులో పోలీసులు పలు సంచలన విషయాలను బయటపెట్టారు. హత్యకు గురికావడానికి ముందే ఆ ఎంపీ హనీ ట్రాప్ అయినట్లు నిర్ధారించారు. ఓ మహిళ ఆ ఎంపీని బోల్తా కొట్టించి.. హత్యకు గురైన ఫ్లాట్‌కు తీసుకెళ్లినట్లు పోలీసులు చెబుతున్నారు. ఓ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ వద్ద షిలస్తీ రెహ్మాన్ అనే మహిళతో ఎంపీ అన్వరుల్ వెళ్తున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాకు చిక్కాయి. మే 12వ తేదీన ట్రీట్మెంట్ కోసం కోల్‌కతా ఆ ఎంపీ వచ్చారు. మిత్రుడు గోపాల్ బిశ్వాస్ ఇంట్లో ఆయన ఉన్నారు. న్యూ టౌన్‌లో ఉన్న ఓ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఆయన్ను చివరిసారి చూశారు. మహిళతో ఇంట్లోకి వెళ్లిన తర్వాత ఆ ఎంపీని హత్య చేసి ఉంటారని పోలీసులు చెబుతున్నారు. షిలాస్తీ రెహ్మాన్ అనే మహిళ ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా ఓ బంగ్లాదేశీ అక్రమ వలసదారుడిని పట్టుకున్నారు. ఆ మహిళ హనీ ట్రాప్ చేసిన తర్వాత ఎంపీని హత్య చేసి ఉంటారని విచారణలో అనుమానిస్తున్నారు. ఈ మర్డర్ కేసులో మరో నలుగురు బంగ్లాదేశీలు ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. అమెరికాలోని బంగ్లాదేశీ సంతతికి చెందిన అక్తరుజ్మాన్ ఈ హత్య వెనుక కీలక వ్యక్తి అయి ఉంటారని అనుమానిస్తున్నారు. షిలాస్తీ రెహ్మాన్‌కు అతను తెలుసు అని పోలీసులు వెల్లడించారు. అన్వరుల్‌ను చంపేందుకు కిల్లర్‌స్‌కు 5 కోట్లు సుపారీ ఇచ్చినట్లు విచారణలో తెలిసింది. ఎంపీ అన్వరుల్ చర్మాన్ని తొలిచి, ఆ తర్వాత ముక్కలు ముక్కలుగా చేసి ప్లాస్టిక్ ప్యాకెట్లలో మంసాన్ని నింపి పారేసినట్లు విచారణలో తేలింది.

## ఆ విషయంలో ఈసీని ఆదేశించలేం

మొదటిపేజీ తరువాయి

సమకూర్చుకోవాల్సి ఉంటుందని అభిప్రాయపడింది. ఇప్పటికే ఐదు దశల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో ప్రస్తుతానికి ఈసీని అలా ఆదేశించలేమని తెలిపింది. లోక్‌సభ ఎన్నికలు పూర్తైన తర్వాత ఈ అంశంపై సాధారణ బెంచ్ విచారణ చేస్తుందని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన వెకేషన్ బెంచ్ స్పష్టం చేసింది. ప్రతి దశలో పోలింగ్ పూర్తయిన 48 గంటల్లోగా బూత్‌ల వారీగా ఓటింగ్ శాతాలను ఈసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని కోరుతూ 'ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం' సుప్రీం కోర్టులో ఇటీవల మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై 2019లోనే ఏడీఆర్ ఓ పిటిషన్‌ను దాఖలు చేసింది. తాజాగా వేసిన మధ్యంతర పిటిషన్‌ను విచారించిన సుప్రీం ధర్మాసనం.. వారం రోజుల్లోగా స్పందనను తెలియజేయాలని మే 17న ఈసీని ఆదేశించింది. అయితే, పిటిషన్‌దారు చేసిన డిమాండును వ్యతిరేకించిన కేంద్ర ఎన్నికల సంఘం.. అలా సమాచారం ప్రచురిస్తే ఎన్నికల ప్రక్రియకు హాని కలుగుతుందని, యంత్రాంగం గందరగోళానికి గురవుతుందని వివరణ ఇచ్చింది.

## అసెంబ్లీ ఎన్నికల్లో 70 సీట్లు గెలుస్తాం

**ముందడుగు ఢిల్లీ:** త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వరకు తాను జైల్లో ఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీలోని మొత్తం 70 స్థానాలనూ గెలుచుకుంటుందని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు వివరాలు వెల్లడించారు. తమ ఎమ్మెల్యేలందరినీ జైల్లో నిర్బంధించి ఎన్నికలు జరపండని కేజ్రీవాల్ కేంద్రానికి సవాల్ విసిరారు. ప్రజలు అమాయకులని కాషాయ పాలకులు భావిస్తున్నారని అన్నారు. బీజేపీకి ఢిల్లీ ప్రజలే దీటుగా బదులిస్తారని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి జైలుపాలైనా సీఎం పదవికి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించగా తాను రాజీనామా చేస్తే తదుపరి బెంగాల్‌లో మమతా బెనర్జీ, కేరళలో పినరాయి విజయన్, తమిళనాడులో ఎంకే స్టాలిన్ ఇలా విపక్ష సీఎంలను మోదీ సర్కార్ టార్గెట్ చేస్తుందని బదులిచ్చారు.

విపక్ష నేతలను అరెస్ట్ చేసి ఆయా ప్రభుత్వాలను కూల్చాలని బీజేపీ కోరుకుంటోందని ఆరోపించారు. తనకు పదవీ కాంక్ష లేదని, అయితే తాను రాజీనామా చేస్తే అది ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మురికివాడల్లో పనిచేసేందుకు తాను ఆదాయ పన్ను శాఖ కమిషనర్ పదవికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. అయితే ఇదంతా తమ పోరాటంలో భాగమని, ఈసారి తాను సీఎం పదవి నుంచి వైదొలగబోనని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

## కేదార్‌నాథ్ యాత్రికులకు త్రుటిలో పెనుప్రమాదం

### సాంకేతిక లోపంతో గాల్లో చక్కర్లు కొట్టిన హెలీకాప్టర్



**ముందడుగు ఉత్తరాఖండ్:** కేదార్‌నాథ్‌కు బయల్దేరిన యాత్రికులకు త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. వారు ప్రయాణిస్తున్న హెలీకాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తి గాల్లో చక్కర్లు కొట్టింది. అయితే, పైలట్ అప్రమత్తత వల్ల వారంతా సురక్షితంగా బయటపడ్డారు.

కేస్ట్రల్ ఏవియేషన్‌కు చెందిన హెలీకాప్టర్ సిర్సీ నుంచి కేదార్‌నాథ్‌కు బయల్దేరింది. అందులో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేస్తుండగా గాల్లో చక్కర్లు కొడుతూ హెలిప్యాడ్‌కు సుమారు 100 మీటర్ల దూరంలో గడ్డి నేలపై ల్యాండ్ అయ్యింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి సురక్షితంగా ల్యాండ్ చేయడంతో ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో అక్కడ ఉన్న పర్యాటకులు భయభ్రాంతులకు గురయ్యారు. గట్టిగా కేకలు వేస్తూ అక్కడినుంచి పరుగులు తీశారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రమాదం జరగలేదు. హెలీకాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులు, పైలట్ సురక్షితంగా ఉన్నారు.



## బెంగుళూరు రేవ్ పార్టీ కేసులో ముగ్గురు పోలీసులపై వేటు

### మరో ఇద్దరు పోలీసులకు చార్జ్ మెమోలు

**ముందడుగు బెంగుళూరు:** బెంగళూరు రేవ్ పార్టీ కేసు విచారణలో భాగంగా హెబ్బగోడి పీఎస్‌కు చెందిన ముగ్గురు పోలీసులపై వేటు పడింది. ఏఎస్సై నారాయణ స్వామి, కానిస్టేబుళ్లు గిరీశ్, దేవరాజును సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. రేవ్ పార్టీ గురించి తెలిసినప్పటికీ.. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గానూ వారిని సస్పెండ్ చేశారు. అనేకల్ ఏఎస్పీ మోహన్ కుమార్, ఇన్‌స్పెక్టర్ అయ్యన్న యాదవ్‌లకు నోటీసులు జారీ చేశారు. మరో ఇద్దరు పోలీసులకు మెమోలు జారీ చేశారు. బెంగళూరు రేవ్ పార్టీ ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. సన్‌సెట్ టు సన్‌రైజ్ విక్టరీ పేరుతో నిర్వహించిన ఈ పార్టీకి 150 మంది హాజరవ్వగా.. వీరిలో 105 మంది మాత్రమే పట్టుబడ్డారు. మిగత వారు తప్పించుకున్నారు. ఈ కేసులో 14.40 గ్రాముల ఎండీఎంఏ పిల్స్, 1.16 గ్రాముల ఎండీఎంఏ క్రిస్టల్, 5 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో పట్టుబడిన వారికి పరీక్షలు నిర్వహించగా.. 86 మంది డ్రగ్స్ తీసుకున్నట్లుగా వెల్లడైంది. వీరిలో 59 మంది పురుషులు ఉండగా.. 27 మంది మహిళలు ఉన్నారు.

## కోర్టులో ప్యూన్‌కు చదవడం, రాయడం రాదు

### పదవ తరగతి పరీక్షల్లో మాత్రం (623/625)




**ముందడుగు కర్ణాటక:** కోర్టులో ప్యూన్‌గా పనిచేస్తున్న ప్రభు లక్ష్మీకాంత్ లోఖరే (23)కు చదవడం, రాయడం రాదని తెలుసుకుని జడ్జి ఆశ్చర్యపోయారు. కర్ణాటకలోని కొప్పల్ రాయ్‌చూర్ జిల్లాలోని సింధనూర్ తాలూకాకు చెందిన ప్రభుకు టెన్త్ పరీక్షల్లో 99.5 శాతం (623/625) మార్కులు వచ్చాయి. ఈ మార్కుల ఆధారంగా ఆయన ఈ ఏడాది ఏప్రిల్ 22న కోర్టులో ప్యూన్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఉద్యోగం చేయడం ప్రారంభించిన కొద్ది రోజులకే ఆయన గురించి జడ్జికి తెలిసింది. దీంతో ఆ జడ్జి పోలీసులకు ప్రైవేట్ కంప్లయింట్ ఇచ్చారు.

ముందడుగు
శనివారం, 25-5-2024, హైదరాబాద్

## డీడీ కిసాన్ ఛానల్‌లో
# ఏఐ యాంకర్లు
### దూరదర్శన్ కీలక నిర్ణయం




**ముందడుగు జాతీయం:**

దూరదర్శన్ రైతుల కోసం ప్రత్యేక ఛానల్ డీడీ కిసాన్ నిర్వహిస్తోంది. మే 26తో ఈ ఛానల్ తొమ్మిదేళ్లు పూర్తి చేసుకోనుంది. ఈసందర్భంగా దూరదర్శన్ కీలక నిర్ణయం తీసుకుంది. కృత్రిమ మేధ కాలం నడుస్తున్న తరుణంలో ఏఐ యాంకర్లను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపింది. ఏఐ క్రిష్, ఏఐ భూమి పేరిట వీటిని తీసుకురానున్నట్లు వెల్లడించింది. దేశంలో ఏఐ యాంకర్లు ఉన్న తొలి ప్రభుత్వ టీవీ ఛానల్‌గా ఇది నిలవనుంది. ''ఈ యాంకర్లు ఏఐ అనుసంధాన కంప్యూటర్లు. మనుషుల్లాగే పని చేస్తాయి. 365 రోజులు 24 గంటలు నిరంతరాయంగా వార్తలు చదువుతాయి. అన్ని రాష్ట్రాల రైతులు వీటిని వీక్షించొచ్చు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో జరుగుతున్న పరిశోధనల దగ్గర నుంచి మార్కెట్లలో ధరలు, వాతావరణ అంశాలు, ప్రభుత్వ పథకాలు సహా ప్రతీ సమాచారాన్ని అందజేస్తాయి. ఇవి ఏకంగా 50 భాషల్లో మాట్లాడగలవు'' అని డీడీ కిసాన్ ఓ ప్రకటనలో వెల్లడించింది.

# పోకో స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ప్రాసెసర్‌తో ఎఫ్6 5జి విడుదల

**ముందడుగు హైదరాబాద్:**

జెన్ జీ స ట్రెండ్‌సెట్టర్ల కోసం మధ్యశ్రేణి విభాగంలో ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి కట్టుబడిన పోకో నేడు, న్యూ ఢిల్లీలో జరిగిన హై వోల్టేజ్ ఈవెంట్‌లో భారతదేశంలో పోకో ఎఫ్6 5జిని విడుదల చేయడం ద్వారా తన ఎఫ్ సిరీస్‌ను అప్‌గ్రేడ్ చేసింది. పోకో ఎఫ్6 5జి భారతదేశంలో అత్యంత ఎదురుచూస్తున్న స్నాప్‌డ్రాగన్® 8s Gen 3 ప్రాసెసర్‌ని కలిగి ఉండగా, జెన్ జీ గేమర్లు, ఫోటోగ్రఫీ ప్రియులు మరియు టెక్ ప్రేమికులను ప్రత్యేకంగా ఆహ్లాదపరిచేలా తయారు చేశారు.

దీని విడుదల సందర్భంలో పోకో ఇండియా కంట్రీ హెడ్ హిమాన్షు టాండన్ మాట్లాడుతూ, "పోకో ఎఫ్6 5జిని పరిచయం చేస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాం అన్నారు. ఇది కేవలం స్మార్ట్‌ఫోన్ కన్నా చాలా ఎక్కువ. ఇది గేమ్‌చేంజర్, పాకెట్ సైజ్ విప్లవం, స్నాప్‌డ్రాగన్ 8s Gen 3 ప్రాసెసర్‌తో పోకో F6 5G ద్వారా మేము మిడ్‌రేంజ్ స్మార్ట్‌ఫోన్ సెగ్మెంట్ నియమాలను




తిరిగి రాసేందుకు సిద్ధమయ్యాము. మేము అంచనాలను అధిగమించడానికి సిద్ధంగా ఉన్నాము'' అని వివరించారు.

# నగరంలో ప్రారంభమైన సోషల్ ఇంటెలిజెన్స్ బూట్ క్యాంప్




**ముందడుగు హైదరాబాద్:**

డాక్టర్ ఉషా యనమండ్ర స్థాపించిన KATALYST సంస్థచే నిర్వహించబడుతున్న 3రోజుల సోషల్ ఇంటెలిజెన్స్ బూట్ క్యాంప్ శుక్రవారం, హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌శంషాబాద్ భవనంలో ప్రారంభమైంది.. ఈవెంట్ మే 26 వరకు కొనసాగుతుంది. మొత్తం 15 మంది వక్తలచేత 21 సెషన్‌లు కలిగి ఉన్న ఈ ప్రోగ్రాం వ్యక్తిగత శైలి, మర్యాద, కమ్యూనికేషన్, డిజిటల్ భద్రత మరియు మరిన్నింటికి సంబంధించిన విస్తృత శ్రేణి అంశాలను కవర్ చేస్తూ సాగనున్నది. ప్రారంభ రోజు గురించి వ్యాఖ్యానిస్తూ, KATALYST వ్యవస్థాపకురాలు డాక్టర్ ఉషా యనమండ్ర మాట్లాడుతూ, "మేము ఈ పరివర్తన మరియు సుసంపన్నమైన అనుభవాన్ని ప్రారంభించినప్పుడు, ఈవెంట్‌లో పాల్గొనేవారికి సహాయం చేయడానికి ముఖ్యమైన సమాచారాన్ని పంచుకోవడానికి మేము సంతోషిస్తున్నామని అన్నారు. బూట్ క్యాంప్‌కు ముఖ్య అతిథిగా హిజ్ ఎక్సలెన్సీ అంబాసిడర్ డా. దీపక్ వోహ్రా, ఇతర విశిష్ట అతిథులు, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌శంషాబాద్ మరియు విశాఖపట్నం యొక్క చైర్మన్ వై. వరప్రసాద్ రెడ్డి, సైబరాబాద్ క్రైమ్ డీసీపీ కె. నరసింహ పాల్గొన్నారు.

# హైదరాబాద్‌ను యూటీ చేసే కుట్ర
### బీఆర్ఎస్ నేత హరీశ్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. యూటీ చేస్తే మన హైదరాబాద్ మనకు దక్కదని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లేని తెలంగాణ.. తల లేని మొండెంలాంటిదని అభిప్రాయపడ్డారు. మధిర నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో.. ప్రశ్నించే గొంతుకనే గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అందర్నీ మోసం చేసిందని.. ఆరు నెలల్లోనే నిజ స్వరూపం బయటపడిందని హరీశ్‌రావు అన్నారు. ఆరు నెలలు అయినా ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. నిరుద్యోగ భృతి విషయంలో చేతులెత్తేశారని అన్నారు. నిరుద్యోగ భృతి గురించి అడిగితే మేం హామీనే ఇవ్వలేదని కాంగ్రెస్ అంటుందని గుర్తు చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నిక రోజు ఉద్యోగులకు సెలవు

- **ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఇవ్వాలని ఉత్తర్వులు**
- **రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్**

**ముందడుగు హైదరాబాద్:**




తెలంగాణలో ఈనెల 27న ఉమ్మడి వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ సెలవు ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, సిద్దిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సీఎల్ ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రైవేటు ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని చట్టంలో లేనందున తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సీఈవో సూచించారు. ప్రైవేటు కంపెనీలు, వ్యాపార సంస్థలు తమ సిబ్బంది ఓటు వేసేందుకు వీలుగా షిఫ్టుల సర్దుబాటు లేదా ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# వ్యాపారాలకు తదుపరి అలను వృద్ధి చేసేందుకు జెన్ ఏఐ

**ముందడుగు హైదరాబాద్:**

పెద్ద మరియు చిన్న వ్యాపారాలలో సంభాషణాత్మక సందేశ ప్లాట్‌ఫారమ్‌ల స్వీకరణ వేగవంతం కావడంతో, ఉత్పాదక ఏఐ పరివర్తన శక్తి వ్యాపారాలను సంభాషణ ఆధారిత వాణిజ్యం వైపు మళ్లిస్తోంది. నేడు విడుదల చేసిన బైన్ అండ్ కంపెనీ మరియు మెటా 'విన్ విత్ కన్వర్‌సేషన్' నివేదిక ప్రకారం, సమీక్ష నిర్వహించిన పెద్ద సంస్థల్లో 70% ఇప్పటికే సంభాషణ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించి తమ వినియోగదారులలో సగం మందితో



అనుసంధానమై ఉన్నాయి. భారతదేశంలోని మెటా హెడ్, ఉపాధ్యక్షురాలు సంధ్యా దేవనాథన్ మాట్లాడుతూ, "వాట్సాప్‌లో వ్యాపార సందేశాల స్వీకరణ వృద్ధి చెందుతున్న నేపథ్యంలో, మేము వ్యాపారాలకు దృఢమైన ఉనికిని నెలకొల్పేందుకు, తగిన మెసేజింగ్‌తో సరైన ఆడియన్స్‌తో అనుసంధానం అయ్యేందుకు పరికరాలు, పరిష్కారాలపై పెట్టుబడి పెడుతున్నామని తెలిపారు. బెయిన్ అండ్ కంపెనీ భాగస్వామి అర్పన్ షేత్ మాట్లాడుతూ, "సోషల్ మీడియాలో క్రియాశీలకంగా ఉన్న 650 మిలియన్ల భారతీయులలో కేవలం 200 మిలియన్ల మంది మాత్రమే ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తుండగా, జెన్‌ఏఐఆధారిత సంభాషణ మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్‌లు తదుపరి 450 మిలియన్ల వినియోగదారులను ఇకామర్స్‌లోకి తీసుకురాగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని అన్నారు.

ముందడుగు
శనివారం,
25-5-2024,
హైదరాబాద్

# బ్రేక్‌ఫాస్ట్ మానేస్తే ఈ అనారోగ్య సమస్యలు

**ఈ వ్యాధులు కూడా వచ్చే అవకాశం ▪ మంచి ఆరోగ్యానికి బ్రేక్‌ఫాస్ట్ చాలా అవసరం**

**ముందడుగు ప్రత్యేకం:**

మనిషి ప్రతిరోజు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పౌష్టికాహారం తీసుకోవాలి. అప్పుడే మన శరీరానికి కావలసిన మంచి పోషకాలు అందుతాయి. బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌లో తినే ఆహార పదార్థాలు శరీరానికి కావలసిన పోషకాలను బ్యాలెన్స్ చేస్తాయి. కానీ కొందరు ఉదయం నిద్ర లేచిన తర్వాత చాలా ఆలస్యంగా అల్పాహారం తింటారు. ఇంకొందరు బ్రేక్‌ఫాస్ట్ తినకుండా, డైరెక్ట్‌గా లంచ్ చేస్తుంటారు. అయితే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేయడం మర్చిపోవద్దని డైటీషియన్లు సూచిస్తున్నారు. అల్పాహారం మిస్ చేయడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని, ముఖ్యంగా 5 రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని చెపుతున్నారు.



### క్యాన్సర్ రిస్క్

బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయడం, మొత్తానికే తినకపోవడం వల్ల క్యాన్సర్ బారిన పడే ముప్పు పెరుగుతుంది. బ్రిటన్ పరిశోధకులు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నారు. రోజూ బ్రేక్‌ఫాస్ట్ చేసే వారిలో కన్నా, స్కిప్ చేసే వారిలో క్యాన్సర్ రిస్క్‌పై బ్రిటీష్ రీసెర్చర్లు పరిశోధన చేశారు. ఇందులో అల్పాహారం తినని వారిలో క్యాన్సర్ కారక లక్షణాలు వృద్ధి చెందుతున్నట్లు గుర్తించారు. కాబట్టి ప్రతిరోజు కచ్చితంగా పొద్దున్నే బ్రేక్‌ఫాస్ట్ తినాలి.

### గుండె సమస్యలు

రాత్రంతా ఉండే ఉపవాసాన్ని పొద్దున్నే తినే అల్పాహారంతో బ్రేక్ చేస్తారు. బ్రేక్‌ఫాస్ట్ తింటే శరీరానికి కావాల్సిన శక్తి లభిస్తుంది, రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు. ఒకవేళ అల్పాహారం తినకపోతే గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది. ఉదయం నుంచి కడుపు ఖాళీగా ఉండటంతో మధ్యాహ్నం ఆకలి ఎక్కువవుతుంది. దీంతో లంచ్‌లో అతిగా తింటాం. ఇది బరువు పెరగడానికి కారణమవుతుంది. ఫలితంగా, రక్తనాళాల వెంబడి కొలెస్ట్రాల్ పెరిగి గుండెపోటు, కార్డియోవస్కులర్ సమస్యలు రావచ్చు.

### డయాబెటిస్ ముప్పు

బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేస్తే డయాబెటిస్ వ్యాధిని ఆహ్వానించినట్లే. ఖాళీ కడుపుతో మధ్యాహ్నం వరకు ఉంటే రక్తంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ కంట్రోల్ తప్పుతాయి. రోజూ బ్రేక్‌ఫాస్ట్ చేయకుండా లంచ్ చేసే వారిలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. పైగా, ఉదయం నుంచి ఏమీ తినకపోవడంతో శరీరం ఎక్కువ ఆహారాన్ని కోరుకుంటుంది. అధికంగా తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇవి ఇన్సులిన్ ఉత్పత్తిని అడ్డుకుని రక్తంలోని షుగర్ లెవెల్స్ పెంచేస్తాయి. దీంతో షుగర్ వ్యాధి రావచ్చు. రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో షుగర్ కంటెంట్ తక్కువగా ఉండే టిఫిన్స్ తినడం మంచిది.

### మైగ్రేన్

ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మిస్ చేయడమంటే దాదాపు 12 గంటల పాటు కడుపును ఖాళీగా ఉంచినట్లే. డిన్నర్‌కి, లంచ్‌కి మధ్యలో చాలా సమయం ఉంటుంది. ఈ గ్యాప్‌లో ఆహారం తినకపోతే బ్లడ్ ప్రెజర్ పెరుగుతుంది. రక్తంలో షుగర్ లెవెల్స్ పడిపోతాయి. ఇది హైపోగ్లైసీమియాకు దారితీస్తుందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చెబుతోంది. ఫలితంగా చికాకు కలిగి మైగ్రేన్ వస్తుంది. ఇలాగే కొనసాగితే మనోవైకల్యానికి దారితీస్తుంది.

### మెటబాలిజంపై ఎఫెక్ట్

ఎక్కువ సమయం పాటు కడుపును ఖాళీగా ఉంచితే మెటబాలిజం దెబ్బతింటుంది. ఆహారాన్ని జీర్ణం చేసే కెమికల్స్ ఎప్పుడూ విడుదలవుతూనే ఉంటాయి. పొట్ట ఖాళీగా ఉంటే, ఈ కెమికల్స్ జీర్ణాశయ గోడలపై ప్రభావం చూపిస్తాయి. ఫలితంగా, కడుపులో మంట వస్తుంది. బ్రేక్‌ఫాస్ట్ చేయకపోవడంతో ఎనర్జీ లెవెల్స్ తగ్గుతాయి. ఇది జీవక్రియను దెబ్బతీస్తుంది. అందుకే పొద్దున్నే కచ్చితంగా అల్పాహారం తినాలి.



## ఛార్మింగ్ ఆషికా రంగనాథ్‌ను స్వాగతించిన 'విశ్వంభర' టీం

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మాగ్నమ్ ఓపస్ 'విశ్వంభర'. వశిష్ట దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ UV క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. మెగా అభిమానులకు, సినీ అభిమానులకు చిరస్మరణీయమైన చిత్రాన్ని నిర్మించే అవకాశాన్ని వశిష్ట అద్భుతంగా వినియోగించుకుంటుండగా, యువి క్రియేషన్స్ రాజీపడకుండా భారీ కాన్వాస్‌పై సినిమాను నిర్మిస్తోంది. తాజాగా మైటీ 'విశ్వంభర' టీం, ఛార్మింగ్ ఆషికా రంగనాథ్‌ను విశ్వంభర ఎపిక్ సినిమాటిక్ జర్నీకి స్వాగతించింది. నా సామి రంగాలో తన అద్భుతమైన లుక్స్, నటనతో అందరినీ ఆకట్టుకున్న ఆషికాఈ సినిమాలో ఒక ముఖ్యమైన పాత్రను పోషించనున్నారు. మరికొందరు ప్రముఖ నటీనటులు ప్రముఖ పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన ఏజ్ లెస్ దివా త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించగా, ప్రముఖ డీవోపీ చోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్ గా పని చేస్తున్నారు.



## జూన్ 7న 'మనమే'

డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్‌మార్క్ 35వ చిత్రం 'మనమే'తో హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్ ని అందించడానికి సిద్ధంగా వున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ లావిష్ గా నిర్మించిన ఈ చిత్రం సమ్మర్ రేసులో చేరింది. సమ్మర్ ని ముగించడానికి మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేసినట్లుగా జూన్ 7న 'మనమే' విడుదల కానుంది. సినిమాలకు సమ్మర్ బిగ్గెస్ట్ సీజన్లలో ఒకటి. అయితే, ఈ ఏడాది సమ్మర్ లో టాలీవుడ్‌లో డీసెంట్ రిలీజులు జరగలేదు. ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైనర్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జూన్ 7న మనమే సినిమా థియేటర్లలోకి రావడంతో వారి నిరీక్షణ మరో రెండు వారాల్లో ఫలిస్తుంది. విడుదల తేదీ పోస్టర్ చేతిలో ల్యాప్‌టాప్ బ్యాగ్‌తో సూట్‌లో స్మార్ట్ అండ్ మోడరన్ అవతార్‌లో శర్వానంద్‌ని ప్రజెంట్ చేస్తోంది. తన ముఖం మీద ఆకర్షణీయమైన చిరునవ్వుతో చాలా ఆనందంగా కనిపించారు. టీజర్‌లో చూపించినట్లుగా, ఈ చిత్రంలో శర్వానంద్, కృతి శెట్టి విభిన్న పాత్రలలో అలరించనున్నారు. ఇందులో విక్రమ్ ఆదిత్య కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ న్యూ ఏజ్ ఎంటర్‌టైనర్‌లో శ్రీరామ్ ఆదిత్య మార్క్ ఎంటర్ టైన్మెంట్ అద్భుతంగా వుంటుంది.